
బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కనుల పండువగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): సర్దార్‌పటేల్ నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ కార్యదర్శి కృష్ణారెడ్డి ఎమ్మెల్యేను సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. వేంకటేశ్వరస్వామి దయతో అందరూ బాగుండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. అంతకు ముందు మోహినీ అలంకారంలో పల్లకీ ఉత్సవ ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


పరీక్ష కేంద్రంలో అభ్యర్థుల హాల్‌టికెట్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ప్రశాంతంగా జీపీవో పరీక్ష

కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి (జీపీవో) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు నిర్వహించారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన జీపీవో పరీక్షకు 52 మంది దరఖాస్తు చేసుకోగా 47 మంది హాజరయ్యారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగిసేవరకు జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కరుణాకర్ వ్యవహరించారు. డీఆర్‌వో హరిప్రియ, తహసీల్దార్ స్వామి, వినయ్‌కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.అలివేలు మంగమ్మ పర్యవేక్షించారు.


యూజీడీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

మౌలిక వసతుల కల్పనకు కృషి

- హైదర్‌నగర్ కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు హైదర్‌నగర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఛత్రపతి శివాజీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తిచేయాలని, పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారినికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.


సామూహిక ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు, నిర్వాహకులు

చిత్తారమ్మ ఆలయంలో సామూహిక ఉపనయనం

హైదర్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి చిత్తారమ్మ ఆలయంలో సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక ముంజ్ ఉపనయన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 7 నుంచి 16 సంవత్సరాలు ఉన్న 55 మంది పిల్లలు పాల్గొని ఉపనయనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు హనుమంతరావు, రఘు, మాణిక్‌లను ఆయన అభినందించారు.


లైబ్రరీ పార్కు వద్ద ఉన్న ఖాళీ ప్లాటులో చెత్తను పారబోస్తున్న సపాయి కార్మికుడు

డంపింగ్ యార్డులా.. ఖాళీ ప్లాటు

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

అల్లాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్ లైబ్రరీ పార్కు వద్ద ఓ ఖాళీ ప్లాటులో కొందరు చెత్తను వేస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు జీహెచ్‌ఎంసీ సపాయి కార్మికుడు పలు ప్రాంతాల్లో సేకరించిన చెత్తను అక్కడే పారబోశాడు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలనీలోని పార్కు వద్ద ఉన్న సమస్యలు చాలవన్నంటూ.. ఇదొక కొత్త సమస్యకు తీసుకువస్తున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. అధికారులు కలగజేసుకుని తమ వీధుల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారం కాదు.. భరోసా!

- హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం
- ఐదు నెలల్లో 2,640 హెల్మెట్ లేని కేసులు నమోదు
- నలుగురి మృతి
- హెల్మెట్ తప్పనిసరి అంటున్న పోలీసులు

బాలానగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఉరుకులు.. పరుగుల జీవితంలో వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాల బారిన పడుతుండడంతో వారి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వాహనదారులు హెల్మెట్‌ను ధరించక పోవడం ఒక కారణమైతే.. ధరించిన హెల్మెట్ నాణ్యమైనది కాకపోవడం, హెల్మెట్ పెట్టుకున్న కింద క్లిప్ పెట్టుకోకపోవడం మరో కారణం. ముఖ్యంగా యువత హెల్మెట్ వాడకుండా.. బైకులపై వేగంగా వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కుటుంబాలకు తీరని శోకం మిగులుస్తున్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరి హెల్మెట్ వాడాలని పోలీస్, రవాణాశాఖ అధికారులు సూచిస్తున్నారు. నాణ్యమైన హెల్మెట్లను ధరిస్తేనే తలకు రక్షణగా ఉంటుందని వారు చెబుతున్నారు.

హెల్మెట్ ఎంపికలో జాగ్రత్త

నాసిరకం హెల్మెట్లు ప్రమాద తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేవన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని హెల్మెట్లు కొనుగోలు చేయాలి. ఐఎస్ఐ మార్కు, తలకు సౌకర్యంగా ఉండే నాణ్యమైన హెల్మెట్లనే కొనుగోలు చేయాలి. ధర తక్కువని నాసిరకానివి కొనొద్దు. సరైన ప్రమాణాలు పాటించకుండా తయారు చేసే హెల్మెట్లలోని విడి భాగాలు అత్యంత నాసిరకంగా ఉంటాయి. చిన్నపాటి ప్రమాదానికే హెల్మెట్ ధ్వంసమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదం జరిగినా తలకు అయ్యే గాయాల తీవ్రతను తగ్గిస్తుంది. అంతేకాకుండా ఎండ, దుమ్ము, ధూళి నుంచి కూడా రక్షిస్తుంది.



రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై విక్రయిస్తున్న హెల్మెట్లు


హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు

హెల్మెట్ తప్పనిసరి



ద్విచక్రవాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కొద్దిదూరమే కదా అని నిర్లక్ష్యం చేయొద్దు. ఐఎస్ఐ మార్కు ఉన్న నాణ్యమైన హెల్మెట్‌ను కొనుగోలు చేయాలి. హెల్మెట్ తలకు పెట్టుకున్నప్పుడు క్లిప్‌ను పెట్టుకోవడం మర్చిపోవద్దు.

\- సురేశ్‌కుమార్, బాలానగర్ ట్రాఫిక్ సీఐ

హెల్మెట్ లేకనే ప్రమాదాలు..



ప్రస్తుతం 150సీసీ, 180, 200 సీసీ బైకుల వాడకం విస్తృతమైంది. మైలేజీ, భద్రత కన్నా వేగానికి ప్రాముఖ్యమివ్వడంతో భారీ మూల్యం చెల్లించకతప్పడం లేదు. బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం జనవరి నుంచి ఈ నెల 10 వరకు 2,640 హెల్మెట్ కేసులు నమోదయ్యాయి. ఏప్రిల్ ఒక్క నెలలోనే 1,081 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఇక హెల్మెట్ వాడక తలకు తీవ్రగాయాలై నలుగురు చనిపోయినట్టు బాలానగర్ పోలీసులు తెలిపారు. దాదాపు రోడ్డు ప్రమాదాల్లో 70శాతం ప్రమాదాలు మోటార్ బైకులవే. ఇందులో 60శాతం ప్రమాదాలు హెల్మెట్ లేక తలకు తీవ్రగాయాలై చనిపోయిన కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. మృత్యువాత పడిన వారిలో కొందరు హెల్మెట్ ధరించకపోవడం.. మరికొందరు నాణ్యమైన హెల్మెట్ ధరించక పోవడమే ముఖ్య కారణమేనని వైద్యులు చెబుతున్నారు.

తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ


టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలను తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు ఏకం చేశారని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులతో కలిసి కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మీడియా అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పడిన టీజేఎఫ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేసిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం జర్నలిస్టుల సంక్షేమానికి నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.50కోట్లు కేటాయించిందని ఆయన గుర్తు చేశారు. నాటి ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రజాసమస్యల పరిష్కారానికి టీజేఎఫ్ సభ్యులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కె దయాసాగర్, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ భాస్కరాచారి, ఆనంద్ రావు, గోపి, షబ్బీర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, హరి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా: రమేశ్


బండి రమేశ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజలు

ఓల్డుబోయినపల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కాంగ్రెస్ కూకటట్‌ల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఉదయం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా బోయిన్‌చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. హైడ్రా తీసుకుంటున్న చర్యలతో పేద ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. చెరువు సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న రహదారిని మూసివేస్తే ఇబ్బందులు పడతారని ఈ విషయమై అధికారులు పునరాలోచించాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలోని అన్ని నాలాల పూడికతీత పనులు తొందరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పాదయాత్రలో పార్టీ సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, కనకరాజుయాదవ్, షహెన్నా, రాజేందర్, అంజద్, ఆనంద్, అస్లాం, మురళీగౌడ్ పాల్గొన్నారు.

వామపక్షాలను నిర్వీర్యం చేసే కుట్ర

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్



సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు

ఖైల్‌కాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను అణచివేసేందుకు యత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ పేర్కొన్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సభ్యుల సమావేశంలో పాల్గొని రానున్న రోజుల్లో చేపట్టబోతున్న కార్యక్రమాలపై చర్చించారు. 1920 నాటి నుంచే కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని, యాజమాన్యాల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాయన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా వామపక్షాల జోలికి రాలేదని, సహకారం అందిస్తూ కార్మిక సంఘాల ఎదుగుదలను ప్రోత్సహించాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వామపక్షాలను నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందన్నారు. జూలై 27న సంగారెడ్డి జిల్లాల్లో జరగున్న ఏఐటీయూసీ 4వ మహాసభకు ప్రతీ కార్మికుడు హాజరవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిన ప్రసాద్, కార్యవర్గ సభ్యులు వెంకటరాజ్యం, ఆనంద్‌కుమార్, ఆంజనేయులు, శివశంకర్, రంగనాథ్, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న రామకృష్ణ తదితరులు

గచ్చిబౌలి, మే 25 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని సీపీఐ నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. శేరిలింగంపల్లి సుభాష్ చంద్రబోస్, మసీదు బండబస్తీల సీపీఐ మహాసభలను ఆదివారం ఇజ్జత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల కమిటీ కార్యదర్శి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పిందని, అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. పేదలకు ఇళ్లు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం చేస్తుందని, అందుకు పార్టీ కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు వెంటనే ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణ, సాయి తేజ, సీనయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం


రోడ్డు పక్కన కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

రాయదుర్గం, మే 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ వారి తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు భద్రతా చర్యలు తీసుకోవడం తప్ప ముందస్తు చర్యలు తీసుకోవట్లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్‌కు కూత వేటు దూరంలో ఉన్న గౌలిదొడ్డి గ్రామంలోని మెయిన్ రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి కంచె ఏర్పాటు చేయకుండా వదిలేశారు. రోడ్డున వెళ్లేవారు పొరపాటున చేయి చాచినా తగిలే విధంగా ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రామాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న తీగలను సరిచేసి కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 15, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజీ 13, బీన్స్ 85, క్యారెట్ 31, గోబిపువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 15, సొరకాయ 12, పొట్లకాయ 13, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 55, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మార్పు

ఓల్డుబోయినపల్లి, కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బోయినపల్లి డివిజన్, కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల పరిధిలోని విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే కొత్త నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

గోపాల్‌రావు, డీఈ, బోయినపల్లి డివిజన్	8712470325
శ్రీకాంత్‌రెడ్డి, ఏడీఈ/సీబీడి బోయినపల్లి	8712470346
ఏఏవో/ఈఆర్‌వో బోయినపల్లి	8712470332

బాలానగర్ సబ్‌డివిజన్ (ఆపరేషన్)

సూర్యప్రకాష్, ఏడీఈ	8712470347
వీణా, ఏఈ, బాలానగర్	8712470383
రాణీబాయి, ఏఈ ఫిరోజ్‌గూడ	8712470387
బాలానగర్ ఎఫ్‌వోసీ	8712470552
ఫిరోజ్‌గూడా ఎఫ్‌వోసీ	8712470561

ఆర్‌ఆర్‌నగర్ సబ్ డివిజన్ (ఆపరేషన్)

సతీష్, ఏడీఈ	8712470349
అక్బర్, ఏఈ, ఐడీపీఎల్	8712470382
రాములు, ఏఈ, ఆర్‌ఆర్‌నగర్	8712470384
ఐడీపీఎల్ ఎఫ్‌వోసీ	8712470554
ఆర్‌ఆర్‌నగర్ ఎఫ్‌వోసీ	8712470557

బోయినపల్లి సబ్ డివిజన్ (ఆపరేషన్)

హాక్, ఏడీఈ, బోయినపల్లి	8712470348
మౌనికారెడ్డి, ఏఈ, న్యూబోయినపల్లి	8712470385
అఖిల్, ఏఈ, ఓల్డుబోయినపల్లి	8712470386
ఓల్డు, న్యూబోయినపల్లి ఎఫ్‌వోసీ	8712470559

కూకట్‌పల్లి సబ్ డివిజన్..

కూకట్‌పల్లి, ఎఫ్‌వోసీ	8712472717
చైతన్య ఏఈ	8712472700
ఆల్విన్ కాలనీ, ఎఫ్‌వోసీ	8712472715
పీరు నాయక్, ఏఈ	8712472696
భాగ్యనగర్, ఎఫ్‌వోసీ	8712472715
దయానంద్, ఏఈ	8712472698
ప్రసాద్, ఏడీఈ	8712472694
జేఎల్ జనప్రియ, డీఈ	8712472652

కేపీహెచ్‌బీ సబ్ డివిజన్

కేపీహెచ్‌బీ, ఎఫ్‌వోసీ	8712469623
విజయ ప్రకాశ్, ఏఈ	8712469615
బాలాజీనగర్, ఎఫ్‌వోసీ	8712469625
భీమాలింగప్ప, ఏఈ	8712469617
మాణిక్యాలు, ఏడీఈ	8712469612
రాసూరి శ్యాంకుమార్, డీఈ	8712469611

చందానగర్ సబ్ డివిజన్

వసంతనగర్, ఎఫ్‌వోసీ	8712469656
వాణి, ఏఈ	8712469635
ఆదినారాయణ, ఏడీఈ	8712469629
యాదగిరి, డీఈ	8712469627

కొండాపూర్ సబ్ డివిజన్

అల్లాపూర్, ఎఫ్‌వోసీ	8712469624
రాకేష్‌గౌడ్, ఏఈ	8712469616
కమలాకర్ రెడ్డి, ఏడీఈ	8712469613
రాసూరి శ్యాంకుమార్, డీఈ	8712469611



పనులకు సంబంధించి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

వరద నీటి కాలువ పనుల పరిశీలన

మియాపూర్, మే 25(ఆంధ్రజ్యోతి): ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను సకాలంలో పూర్తి చేయాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వరద కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈలు సంతోష్, పావని, కాలనీవాసులు రాములు, చైతన్య, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

చందానగర్, మే 25(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్నాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో..

గచ్చిబౌలి, మే 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసువెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

మౌలిక వసతుల కల్పనకు కృషి

హైదర్‌నగర్, మే 25(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని, పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.



మియాపూర్‌లో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తకుప్పలు

పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

మియాపూర్, మే 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పారిశుధ్యం పడకేసింది. పారిశుధ్య కార్మికుల సంఖ్యను కాలనీల్లోని ప్రజల సంఖ్యకు అనుగుణంగా పెంచక పోవడంతో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. దీంతో రోడ్లపై దుర్వాసన వెదజల్లుతోంది. మరో వైపు కాలనీల నుంచి చెత్త సేకరించే వాహనదారులు చెరువుల చుట్టూ చెత్తను డంప్ చేసి వెళ్లిపోతున్నారు. దీప్తిశ్రీ నగర్, రేగుల కుంట చెరువు, మక్తా చెరువులలో చెత్త వేస్తున్నారు. హెచ్ఎంటీ, స్వర్ణపూరి కాలనీ ప్రధాన రహదారిపై నెల రోజులుగా రోడ్డు పక్కనే చెత్త వేస్తున్నారు. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే మియాపూర్, చందానగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతాల్లో సకాలంలో రోడ్లను ఊడ్చడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాతాల్లో చెత్తను తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పటేల్ చెరువులో కొనసాగుతున్న పనులు

చెరువుల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

మియాపూర్, మే 25(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి గాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి చేసి సుందరీకరించేందుకు ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీతో పాటు కార్పొరేటర్లు చేస్తున్న కృషికి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఒకవైపు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ప్రైవేట్ భూముల సరిహద్దుల్లో న్యాయపరమైన వివాదాలు, మరోవైపు సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకురావడంలో జాప్యంతో దశాబ్దాల కాలంగా చెరువుల సుందరీకరణ నత్తనడకన సాగుతోంది. ప్రధానంగా అతి పెద్ద చెరువైన పటేల్ చెరువు, గంగారం చెరువుల అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి కొనసాగడం వెనుక అనేక సమస్యలు ఉన్నాయి. కాగా సమస్యలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా వీటిపై దృష్టి సారించారు. ఇటీవల కోట్ల రూపాయల సీఎస్ఆర్ ఫండ్స్‌తో మిగతా చెరువులపై దృష్టి సారిస్తున్నారు. గుర్నాధం చెరువు, మక్తా కాయదమ్మ కుంట వంటి పెద్ద చెరువుల్లో పనులు వేగవంతం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనులు ఆగకుండా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

నిరుపయోగంగా స్వచ్ఛ టాయిలెట్లు

- నిర్వహణ లోపంతో అధ్వానంగా మారిన వైనం
- ప్రజాధనం వృథా చేశారని మండిపడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



చోరీకి గురైన సామగ్రి



నీటి సౌకర్యం లేక వృథాగా పడి ఉన్న శౌచాలయం



ఎంఐజీకాలనీలో జనసంచారం లేని ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛటాయిలెట్

ఖైల్‌కాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రజా అవసరాల కోసం జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ శౌచాలయాలు పనికిరాకుండా పోతున్నాయి. వాహనదారులు, పాదచారుల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన స్వచ్ఛ టాయిలెట్‌లు అలంకారప్రాయంగా మారాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, మరికొన్ని మూతపడడంతో ప్రజాధనం వృథా అవుతోంది. అట్టహాసంగా ప్రారంభించి నిర్వహణ పట్టించుకోకపోవడంతో దుర్గంధభరితంగా మారాయి. దీంతో వాటిని ఎవరూ వినియోగించడం లేదు. కొన్నిచోట్ల వాటి వాటి సామగ్రి చోరీకి గురవ్వగా, పలు ప్రాంతాల్లో బోసన్‌లు ధ్వంసమయ్యాయి. ఎంఐజీకాలనీలో జనసంచారం లేని చోట ఏర్పాటు చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టాయిలెట్‌లు ధ్వంసమయ్యాయి. దీంతో ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన శౌచాలయాలు మురికికూపాలుగా మారాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

రాయదుర్గం, మే 25(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. రాయదుర్గం ఎస్ఐ జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని విజయనగరానికి చెందిన హర్షవర్ధన్(26) సికింద్రాబాద్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి తన స్నేహితులు వినోద్, అధితి పాత్రలతో కలిసి కొండాపూర్‌లోని ఓ పబ్‌కు వెళ్లాడు. పబ్‌లో మద్యం తాగిన అనంతరం అర్ధరాత్రి గచ్చిబౌలిలోని తన స్నేహితులు నివాసం ఉంటున్న అపార్టుమెంట్‌కు వెళ్లారు. అక్కడ మళ్లీ మద్యం తాగారు. ఆదివారం తెల్లవారుజామున హర్షవర్ధన్ వాంతులు చేసుకున్నాడు. కొంతసేపు అతన్ని పడుకోబెట్టిన స్నేహితులు ఉదయం ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే హర్షవర్ధన్ మరణించినట్లు తెలిపారు. దీంతో మృతుడి స్నేహితులు రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకొని కేసు వివరాలు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- సీపీఐ నాయకుడు రామకృష్ణ



సమావేశంలో పాల్గొన్న రామకృష్ణ తదితరులు

గచ్చిబౌలి, మే 25(ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వంప్రజలను మోసం చేసిందని సీపీఐ నాయకుడు రామకృష్ణ ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పిందని, అయితే 16 నెలలు గడిచినా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. శేరిలింగంపల్లి సుభాస్ చంద్రబోస్, మసీదు బండ బస్తీల మహా సభలు ఆదివారం ఇజ్జత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు ఇళ్లు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం చేస్తుందని, అందుకు పార్టీ కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు వెంటనే ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణ, సాయితేజ, సీనయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



డివిజన్ పరిధిలో పర్యటిస్తున్న కార్పొరేటర్

పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరుస్తాం

గచ్చిబౌలి, మే 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపీనగర్, బాబునగర్‌లలో పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం ఈ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలు చెత్తగా అధ్వానంగా తయారయ్యాయని ఆయన అధికారులకు ఫోన్‌చేసి వివరించారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యోగేశ్వరస్వామి ఆలయంలో మాసశివరాత్రి పూజలు

ఖైల్‌కాలనీ, మే 25(ఆంధ్రజ్యోతి): మాసశివరాత్రి సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. శివాలయంలో ఉదయం స్వామివారికి విశేష ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, యాగశాలలో మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. సాయంత్రం నిత్యపూజలతో పాటు సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి యోగేశ్వరి సమేత యోగేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం చేశారు. దేవాలయ ప్రధాన అర్చకుడు దత్తుశర్మ ఆధ్వర్యంలో వేడుకల్లో నిర్వహించారు.

రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు



నానక్‌రామ్‌గూడలో రోడ్డును ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణం

రాయదుర్గం, మే 25(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నా జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. నానక్‌రామ్‌గూడలోని పోచమ్మ ఆలయం ఎదురుగా ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నాడు. దీనిపై గ్రామస్తులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గత 40 సంవత్సరాలుగా మెయిన్ రోడ్డు నుంచి గ్రామం లోపలికి వెళ్లేందుకు గ్రామస్తులు ఈ రోడ్డును వినియోగించేవారు. అయితే ఈ ఇటీవలి కాలంలో రోడ్డు పక్కనే ఉన్న ఇంటిని యజమాని ఇతరులకు విక్రయించాడు. దీన్ని కొనుగోలు చేసిన వ్యక్తి ఇంటి ప్రహరీని దాటి గ్రామంలోకి వెళ్లే రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని రోడ్డును కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో బురదమయంగా ఉన్న రోడ్డు

పనుల్లో జాప్యంతో ఇబ్బందులు

మియాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సమీపిస్తున్నా అభివృద్ధి పనుల్లో వేగం పెంచడం లేదు. మియాపూర్ టాకీటౌన్ థియేటర్ నుంచి ప్రగతినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం రోడ్డును తవ్విదారి మూసివేశారు. అయితే పనులు ప్రారంభించిన రోజే భారీ వర్షం కురవడంతో తవ్విన కాలువలో బురదనీరు చేరగా, వాటిని బయటకు తోడి మళ్లీ పనులు మొదలుపెట్టారు. అయితే ఇక్కడ రోడ్డును మూసివేయడం వల్ల కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి రావాల్సి వస్తోంది. హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ అంతర్గత రహదారులను ఆరు నెలల క్రితం డ్రైనేజీ పనుల కోసం తవ్వి పూడ్చారు. అయితే ఇప్పటి వరకు రోడ్డు వేయలేదు. దీంతో రోడ్లు బురదమయంగా మారాయి. అధికారులు స్పందించి పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వామపక్షాలను నిర్వీర్యం చేసే కుట్ర

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్



సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు

భెల్‌కాలనీ, మే 25(ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను అణచివేసేందుకు యత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సభ్యుల సమావేశంలో పాల్గొని రానున్న రోజుల్లో చేపట్టబోతున్న కార్యక్రమాలపై చర్చించారు. 1920 నాటి నుంచే కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని, యాజమాన్యాల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాయన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా వామపక్షాల జోలికి రాలేదని, సహకారం అందిస్తూ కార్మిక సంఘాల ఎదుగుదలను ప్రోత్సహించాయన్నారు. అయితే బీజేపీ ప్రభుత్వం వామపక్షాలను నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందన్నారు. జూలై 27న సంగారెడ్డి జిల్లాల్లో జరగున్న ఏఐటీయూసీ 4వ మహాసభకు ప్రతీ కార్మికుడు హాజరవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిన ప్రసాద్, కార్యవర్గ సభ్యులు వెంకటరాజ్యం, ఆనంద్‌కుమార్, ఆంజనేయులు, శివశంకర్, రంగనాథ్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



రోడ్డు పక్కన కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

రాయదుర్గం, మే 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ అధికారుల తీరులో ఎలాంటి మార్పు రావడంలేదు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు భద్రతా చర్యలు తీసుకోవడం తప్ప ముందస్తు చర్యలు తీసుకోవడం లేని ప్రజలు విమర్శిస్తున్నారు. నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్‌కు కూత వేటు దూరంలో ఉన్న గౌలిదొడ్డి గ్రామంలోని మెయిన్ రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి కంచె ఏర్పాటు చేయకుండా వదిలేశారు. రోడ్డున వెళ్లేవారు పొరపాటున చేయి చాచినా తగిలే విధంగా ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రామాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న తీగలను సరిచేసి కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



మార్కెట్‌లో అమ్మకానికి ఉన్న పచ్చడి మామిడి కాయలు

మార్కెట్‌లో ఆవకాయ సందడి

ఖైల్‌కాలనీ, మే 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మార్కెట్ యార్డ్‌కు పెద్ద ఎత్తున పచ్చడి మామిడి కాయలు రావడంతో కొనుగోళ్లు జోరందుకున్నాయి. కూరకాయల మార్కెట్, తారానగర్ మార్కెట్‌లో ఆదివారం పచ్చడి కాయల విక్రయాలు జోరుగా సాగాయి. ఒక్కో కాయ రూ.25 నుంచి రూ.65 వరకు విక్రయించారు. మరోవైపు కాయలను ముక్కలు చేసి ఇచ్చేవారి దుకాణాలు సైతం పదుల సంఖ్యలో వెలిశాయి. దీంతో పలువురికి ఉపాధి దొరకడంతో పాటు మార్కెట్‌లో సందడి నెలకొంది.

తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలను తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు ఏకం చేశారని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులతో కలిసి కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మీడియా అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పడిన టీజేఎఫ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేసిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు చేసిన కృషి మరువలేనిదన్నారు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం జర్నలిస్టుల సంక్షేమానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించిందని ఆయన గుర్తుచేశారు. నాటి ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రజా సమస్యల పరిష్కారానికి టీజేఎఫ్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ భాస్కరాచారి, ఆనంద్ రావు, గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీపీవో పరీక్ష

కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి (జీపీవో) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన జీపీవో పరీక్షకు 52 మంది దరఖాస్తు చేసుకోగా 47 మంది హాజరయ్యారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగిసే వరకు జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కరుణాకర్ వ్యవహరించారు. డీఆర్‌వో హరిప్రియ, తహసీల్దార్ స్వామి, వినయ్‌కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.అలివేలు మంగమ్మ పర్యవేక్షించారు.



ప్రణీత్ ఫ్లోరా కాలనీవాసులతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, మే 25 (ఆంధ్రజ్యోతి): నియోజక వర్గంలోని ప్రతీ కాలనీలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని 15వ వార్డులో ఉన్న ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలో మంచి నీటి సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్సీకి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కాలనీలో ఇంకా ఏమైనా సమస్యలుంటే చెప్పాలని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్, కాలనీ అధ్యక్షురాలు నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, నాగరాజు, ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

నేడు జంట సర్కిళ్లలో 'ప్రజావాణి'

కుత్బుల్లాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఎలాంటి సమస్యలున్నా ప్రజలు సర్కిళ్ల కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయొచ్చని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజావాణి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప కమిషనర్లు కోరారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య



ప్రభాకర్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసైన ఓ వ్యక్తిభార్యతో గొడవపడి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. మెదక్ జిల్లా, ఘనాపూర్ మండలం, బూరుగుపల్లి గ్రామానికి చెందిన మారెల్లి ప్రభాకర్ (38) పదేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నివాసముంటూ కూలీ పని చేస్తున్నాడు. భార్య ఇళ్లలో పని చేస్తోంది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ప్రభాకర్ రోజూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడేవాడు. ఇదే క్రమంలో ఈ నెల 23న రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడి కొట్టాడు. విషయం తెలుసుకున్న ప్రభాకర్ బావమర్దులు సోదరిని తమ వెంట తీసుకెళ్లడానికి వచ్చారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న ప్రభాకర్ భార్యను వారు తీసుకెళ్లడానికి వచ్చారని తెలిసి మనస్థాపానికి గురయ్యాడు. బెడ్ రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కనుల పండువగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 25 (ఆంధ్రజ్యోతి): సర్దార్‌పటేల్ నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ కార్యదర్శి కృష్ణారెడ్డి ఎమ్మెల్యేను సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు మోహినీ అలంకారంలో పల్లకీ ఉత్సవ ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనకు వేలాది మంది భక్తులు హాజరయ్యారు.



ఫుట్‌ఫాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు

దారి లేక పాదచారుల అవస్థలు

● ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు

● నిత్యం ట్రాఫిక్ సమస్య

గాజులరామారం, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లకు ఇరువైపులా నిర్మించిన ఫుట్‌పాత్‌లు వ్యాపార సముదాయాలుగా మారిపోతున్నాయి. కొందరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తుంటంతో పాదచారులు నడిచి వెళ్లేందుకు ఫుట్‌పాత్‌లపై దారి లేక రోడ్డుపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు.

● గాజులరామారం డివిజన్‌లోని ఉషోదయాకాలనీ ఫేజ్-1 నుంచి చంద్రగిరినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లపై గత కొన్నేళ్లుగా కొందరు దుకాణదారులు తిష్టవేసి వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డుపై తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండటంతో బస్తీవాసులు మలుమార్లు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించారు. అయితే, తొలగించిన కొన్ని రోజులకే వ్యాపారులు చోటామోటా నాయకుల అండదండలతో మళ్లీ ఫుట్‌పాత్‌లపై డబ్బాలు, తోపుడుబండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

● ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో రోడ్లపైకి ఎక్కువగా వాహనాలు రావడం, దీనికితోడు షాపులకు వచ్చే కొనుగోలుదారులు తమ వాహనదారులను రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో ఉషోదయ కాలనీ నుంచి చంద్రగిరినగర్, ప్రకాశం పంతులు నగర్, శ్రీరామ్ నగర్, జగద్గిరిగుట్టకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా ఫుట్‌ఫాత్‌లపై ఆక్రమణలను శాశ్వతంగా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పూడిక తీసి రోడ్డుపైనే వదిలేశారు !



రోడ్డుపైనే వదిలేసిన పూడిక మట్టి

కుత్బుల్లాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి) : డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లలో పూడికపోయిన మట్టిని పారిశుధ్య సిబ్బంది ఇటీవల తొలగించారు. ఇలా తీసిన మట్టిని ఇంటి నెంబర్ 48-544/1 పక్కనే వేసిన వారు అక్కడి నుంచి తరలించకుండా వదిలివేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఆ నీటిలోంచి వాహనాలు వెళ్తే మురుగు, మట్టి అంతా రోడ్డుపై చెల్లాచెదురుగాపడుతోంది.. కాలనీవాసులు ఇబ్బందికరంగా ఉన్న ఆ మట్టిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రాజీవ్ గృహకల్పలో జోరుగా అక్రమ నిర్మాణాలు

ప్రజాప్రతినిధుల అండదండలతోనే.. ● పట్టించుకోని అధికారులు



అదనపు గదుల ముసుగులో సాగుతున్న అక్రమ నిర్మాణం

జీడిమెట్ల, మే 25 (ఆంధ్రజ్యోతి): సూరారం కాలనీ రాజీవ్ గృహకల్పలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో అదనపు గదుల ముసుగులో విచ్చలవిడిగా ప్రజాప్రయోజనాల కోసం వదిలిన ఇంటిపక్కన ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాచేసి నిర్మాణాలు సాగిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రజాప్రతినిధులు రాజీవ్ గృహకల్పవాసుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి ఈ అక్రమ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

ప్రభుత్వం మారినా ఆగని అక్రమ నిర్మాణాలు

ప్రభుత్వం మారినా కూడా ఇక్కడ అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగలేదు. స్థానిక కార్పొరేటర్, అతడి అనుచరులు రాజీవ్ గృహకల్పలో తమ హవా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్థలం కనిపిస్తే చాలు వీరి అండదండలతో ఇక్కడ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఆమె ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు, హౌసింగ్ బోర్డు అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సాగిన అక్రమ నిర్మాణాలు కొంతకాలం ఆగిపోయినా.. నేడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు కొందరు ఈ అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నట్టు తెలుస్తోంది.

దౌర్జన్యంగా డబ్బులు వసూలు

రాజీవ్‌గృహకల్పలో తాగునీటి సరఫరా ముసుగులో ఓ ముఠా పెద్దఎత్తున ప్రతీ ఇంటి నుంచి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తోంది. ఇదేమని ప్రశ్నించిన వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది. రాజీవ్‌గృహకల్పలో ఖాళీగా ఉన్న ఇళ్లను కూడా ఈ ముఠా సభ్యులు అక్రమ పద్ధతిలో విక్రయిస్తున్నారని, వీరి ఆగడాలు మితిమీరిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సూరారం కాలనీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలకు కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, తమ రావాల్సిన వాటాలు తీసుకుని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదనపు గదుల ముసుగులో ఈ ముఠాలు సాగిస్తున్న అరాచకాలతో కనీసం తమ ఇళ్లలోకి గాలి, వెలుతురు రాక గృహవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినా తప్పించుకునే పరిస్థితులు భవిష్యత్తులో లేకుండా పోతున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే సూరారంకాలనీ రాజీవ్‌గృహకల్పలో సాగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని, కొందరు అక్రమంగా దౌర్జన్యాలకు పాల్పడుతున్న ముఠాలపై పోలీసులు దృష్టిచారించాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులకు నోచుకోని చేతిపంపులు

●నీటి కోసం గ్రామస్థుల అవస్థలు

పేట్‌బషీరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల గ్రామంలోని చేతి పంపులు పాడైపోవడంతో నీటి కోసం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం, హరిజన, మాల బస్తీల్లో ఉన్న చేతి పంపులు ఆరు నెలలుగా పని చేయక నిరుపయోగంగా మారాయి. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే శ్మశాన వాటికకు వచ్చే వారికి ఈ చేతి పంపు నీరే దిక్కని, ఇటీవల గ్రామంలో ఓ వ్యక్తి చనిపోతే నీటిని తెచ్చుకోవడానికి కిలో మీటరు దూరం వెళ్లాల్సి వచ్చిందని వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మూడు చేసి పంపులూ మూలన పడి మూలుగుతున్నాయి. అధికారులు స్పందించి చేతి పంపులకు మరమ్మతులు చేయించి వాడుకలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



హనుమాన్ ఆలయం వద్ద పని చేయని చేతి పంపు



మాల బస్తీలో మరమ్మతుకు నోచుకోని చేతి పంపు



సరస్వతి పుష్కర జలాల పంపిణీ

కాళేశ్వరంలో ఇటీవల జరిగిన సరస్వతి నది పుష్కరాలకు వెళ్లలేకపోయిన భక్తులకు శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పవిత్ర నదీజలాలను పంచిపెట్టారు. గాజులరామారం చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2 వేల మందికి నదీజలాలు అందజేశామని ఆర్య వైశ్య సంఘం సభ్యులు తెలిపారు. -(గాజులరామారం,ఆంధ్రజ్యోతి)

పేదల సొంతింటి కల నెరవేర్చిన నేత కేసీఆర్

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



వీనస్ రాక్స్ హైట్స్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గాజులరామారం, మే 25 (ఆంధ్రజ్యోతి : నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన నేత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల యజమానులతో ఆదివారం ఆయన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు భేదాభిప్రాయాలను వీడి ఒకే తాటిపై ఉండి, సమస్యలను పరిష్కరించుకోవాలని, అప్పుడే డబుల్ ఇళ్లు ఆదర్శవంతమైన ఇళ్ల సముదాయులుగా నిలుస్తాయన్నారు.

మరో కార్యక్రమంలో..

వీనస్ రాక్స్ హైట్స్ కాలనీలో రూ. 36 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం శంకుస్థాపన చేశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కోట్లాది రూపాయలు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామ్‌రెడ్డి, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, చౌదరి, శివనాయక్, వేమారెడ్డి పాల్గొన్నారు.

'మత్స్య సహకార సంఘం అభివృద్ధికి సహకారం'

పేట్‌బషీరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని చెరువులకు జీవం పోసి మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని అన్నారు. జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలోని ఎఫ్‌సీఎస్ కన్వెన్షల్ ఆదివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల శాఖ 5వ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కుత్బుల్లాపూర్‌లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. మేడ్చల్ ఫిషరీస్ కో-ఆపరేటీవ్ చైర్మన్ ఎం. రాజు, జిల్లా ఫిషరీస్ అధికారి సుకీర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల అధ్యక్షుడు నీహెచ్ కృష్ణ, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి ఎం. వీరేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఇలా ఉండగా, జీడిమెట్ల డివిజన్ మహానగర్‌లో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



తుర్కా చెరువులో ఇటీవల ఏర్పాటు చేసి ఫ్లోటింగ్ బెడ్స్

తుర్కచెరువులో త్వరలో నీటి శుద్ధి పరికరాల ఏర్పాటు

నిజాంపేట్, మే 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ తుర్కా చెరువులో అమెజాన్ సంస్థ ఆధ్వర్యంలో వేపర్ లైఫ్ సంస్థ ఇటీవల ఫ్లోటింగ్ బెడ్స్, చెరువు ఆనకట్టపై రీసైక్లింగ్ డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేసింది. త్వరలోనే చెరువు నీటిని శుద్ధి చేసే ఎరైట్స్ పరికాలను ఏర్పాటు చేస్తామని సంస్థ సభ్యులు తెలిపారు. ఇందుకు సహకరించిన మాజీ కార్పొరేటర్ జ్యోతిరెడ్డిని వారు ఆదివారం సన్మానించారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీలు అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: కూన

షాపూర్‌నగర్.మే 25 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని, వారి ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అందజేశారు. షాపూర్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముప్పిడి సమ్మయ్యకు రూ. 60 వేలు, బొట్టు లతకు రూ.60 వేలు. గౌరబోయిన రాజమ్మకు రూ.28,500లు విలువైన సీఎంఆర్ఎఫ్ మంజూరు ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. అనంతరం తనను కలిసేందుకు వచ్చిన నియోజకవర్గ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలు సుకొన్నారు. సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి

● పర్యావరణవేత్త రవీందర్ ముదిరాజ్



రవీందర్ ఇంటిలో పునర్నిర్మిస్తున్న ఇంకుడు గుంత

షాపూర్‌నగర్ .మే 25 (ఆంధ్రజ్యోతి): భూగర్భ నీటిమట్టం పెరగాలంటే ప్రతి ఇంటిలో విధిగా ఇంకుడు గుంత ఉండాలని పర్యావరణ వేత్త, ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్‌ముదిరాజ్ అన్నారు. సూరారంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ, 20 ఏళ్ల క్రితం తన ఇంటిలో వేసిన ఇంకుడు గుంతలో ఇసుక, కంకర వేసి పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. వర్షపు నీరే జీవనాధారం కావున ప్రభుత్వం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండేలా చూడాలన్నారు. ఇంకుడు గుంత ఉంటేనే లేఅవుట్‌కు పర్మిషన్ ఇవ్వడం, ఇంటి రిజిస్ట్రేషన్ చేయడం వంటి కఠిన నిబంధనలను తీసుకు రావాలన్నారు. భవిష్యత్తులో 3 వేల అడుగులు వేసినా మూడు చుక్కల నీరు రాని పరిస్థితి వస్తుందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువుల్లో పూడిక తీసి లోతు పెంచాలని సూచించారు.



దుండిగల్ గ్రామ బస్టాప్ ఎదురుగా పేరుకుపోయిన మురుగు

మురుగు సమస్యను పరిష్కరించాలి

దుండిగల్, మే 25 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ బస్టాప్ ఎదురుగా మురుగు నీరు పేరుకుపోయింది. సకాలంలో ఆ మురుగు నీటిని తొలగించాల్సిన శానిటేషన్ సిబ్బంది గాలికి వదిలేశారు. డ్రైనేజీ నీటి వల్ల దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో మున్సిపల్ కమి షనర్ దృష్టిసారించి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పిస్తా..

●హైదర్‌నగర్ కార్పొరేటర్

హైదర్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు హైదర్‌నగర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఛత్రపతి శివాజీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తిచేయాలని, పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నిర్వహణపై నిర్లక్ష్యం..

● అధ్వానంగా బాల్‌రెడ్డినగర్ ట్రీ పార్క్

● మరమ్మతులు పట్టించుకోని అధికారులు

● ఇబ్బంది పడుతున్న జనం



మొక్కల మొదళ్ల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు

కుత్బుల్లాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాల్‌రెడ్డినగర్‌లోని ట్రీ పార్కు నిర్వహణ కరువై అధ్వానంగా మారింది. బాల్‌రెడ్డినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల కాలనీలవాసులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ పార్కులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయించారు. పార్కు చుట్టూ పెట్టిన మొక్కల మొదళ్లలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. ఆ మొక్కల నుంచి పాములు వస్తున్నాయని వాటి పక్కనే ఉన్న వాకింగ్ ట్రాక్‌పై వాకింగ్ చేసేందుకు వస్తున్న ప్రజలు భయపడుతున్నారు. అధికారులు ఆ పిచ్చి మొక్కలను తొలగించాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా జిమ్ పరికరాల వద్ద ఫెన్సింగ్ జాలీ పడేయడంతో అడ్డుగా ఉందని, దానిని కూడా అక్కడి నుంచి తొలగించాలని వ్యాయామం కోసం వచ్చే వారు కోరుతున్నారు.



ఓపెన్ జిమ్ పరికరాల వద్ద పడేసిన ఫెన్సింగ్ జాలీ



బాపూనగర్‌లో కొత్త రోడ్డుపై నిలిచిన నీరు

నెల రోజులకే సీసీ రోడ్డుపై నిలుస్తున్న వర్షం నీరు

కుత్బుల్లాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ రోడ్ నెంబర్ 2లో నెల రోజుల క్రితం సుమారు రూ.15 లక్షలు ఖర్చు చేసి సీసీ రోడ్డు వేశారు. చదును చేయకుండా రోడ్డును వేయడంతో వర్షం కురిసినప్పుడు నీరంతా రోడ్డుపైనే నిలుస్తోంది. పాత రోడ్డు కావడంతో కుంగిపోయి నీరు నిలుస్తోంది అనుకుంటే ఒక అర్థముంది, కానీ, కొత్త రోడ్డు పై ఇలా నీరు నిల్వడం ఏమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం వరద నీరు నిలువకుండా ఎత్తు, పల్లాలు లేకుండా చదును చేసి రోడ్డును వేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. బాపూనగర్ రోడ్ నెంబర్ 2లో నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వారు కోరుతున్నారు.